# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

## తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం
26.09.2025

03


## రిజర్వేషన్ల అడ్డుకై రాష్ట్రంలో కేంద్రంలో బీసీలకు ద్రోహం చేస్తున్న నేతలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పి తీరుతాం

సుప్రీం కోర్టు విధించిన 50శాతం పరిమితి ఎప్పుడో దాటింది!

బీసీ సాధికారత సంఘం ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల్లో విద్య ఉపాధి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉభయసభల్లో పలుమార్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిన బీసీ బిల్లులు పార్లమెంట్ ఆమోదం పొందక పోవడం రాజ్యాంగ బద్ధంగా తొమ్మిదోవ షెడ్యూల్లో చేర్చక గత కొన్ని నెలలుగా గవర్నర్ రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండడంతో రిజర్వేషన్లు అమలు కాక ఎన్నికలు జరుగక గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడుచుండడం బాధా కరమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్తం చేశారు ప్రత్యేక జీవోతో ఎన్నికలు నిర్వహించనున్నదని ఇట్టి ఎన్నికలను రిజర్వేషన్లను నిలుపుదల చేయాలని హైకోర్టులో పలువురు పిటిషన్లు దాఖలు చేయడం బాధాకరమని నరేందర్ అన్నారు 9 శాతం లేని అగ్రకుల పేదలకు 10 శాతం ఈడబ్లుఎస్ రిజర్వేషన్లను 10 రోజుల్లో కేంద్రం ఆమోదించడంతో సుప్రీం కోర్టు విధించిన 50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎప్పుడో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా స్థానిక ఎన్నికలు జరుగకుండా రోజోక ప్రకటనతో మభ్యపెట్టకుండా ఆధార బాధరగా ఎన్నికలు నిర్వహించకుండా ఆలస్యమైనను తమిళనాడు తరహాలో కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధంగా శాస్త్రీయంగా ఎన్నికలు నిర్వహించాలని లేదా ప్రత్యేక జీవోతో నిర్వహించనున్న ఎన్నికలపై ఎవరుకూడ కోర్టు మెట్లు ఎక్కకుండా ఎన్నికలు చిక్కుల్లో పడకుండా పకడ్బందీగా తగిన చర్యలు గైకొని ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## సఖి సెంటర్ లో బతుకమ్మ సంబరాలు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీల గిరి వార్త..**

కామారెడ్డి పట్టణం కేంద్రం లో ఘనంగా బతుకమ్మ సంబరాలను సఖి సెంటర్ లో ఇంచార్జ కవిత మరియు సఖి సెంటర్ స్టాప్ తో బతుకమ్మ వేడుకలనునిర్వహించారు. సఖి సెంటర్ ఇంచార్జ్ కవిత బతుకమ్మ యొక్క విశిష్టతను పూల యొక్క గొప్పతనాన్నితెలుపుతాయని, ప్రకృతి ఆరాధించు గొప్ప పండుగ బతుకమ్మ అనీ పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనదని ప్రతి ఆడపడుచు ఈ పండుగను భక్తి భావాలతో మరియు శ్రద్ధాసక్తులతో జరుపుతారని ఈ పండగ మన సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

- టి పి సి సి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త

**నీలగిరి వార్త**




ఉప్పల నివాసం లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నాగోల్ లోని ఉప్పల నివాసం వద్ద ఐవిఎఫ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు అంగరు వైభవంగా నిర్వహించారు.మహిళలు కోలాటం అలాగే దాండియా ఆడుతూ పాడుతూ నృత్యం చేశారు.ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని,పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని ఆయన అన్నారు.
సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

## సయ్యద్ గఫర్ విజయానికి ఘన సన్మానం చేసిన - ఎర్రోళ్ల ఎల్లుబాబు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు, యువ నాయకుడు సయ్యద్ గఫర్ను పట్టణంలో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేస్తూ సమాజ సేవలో విశేషమైన పాత్ర పోషిస్తున్న గఫర్, ఇటీవల ఎల్.ఎల్.బి చదువులో విజయం సాధించడంతో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎర్రోళ్ల ఎల్లుబాబు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సయ్యద్ గఫర్ లాంటి యువ నాయకులు విద్యా, రాజకీయ రంగాల్లో విజయాలు సాధించి ముందుకు రావడం పార్టీకి గర్వకారణం. భవిష్యత్తులో గఫర్ ఉన్నతస్థాయిలో నిలదొక్కుకొని ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ షెకావత్ అలీ, 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సట్టిగారి నాగరాజు, గుంటిగారి గోపాల్, రొడ్డ సాయిలు తదితరులు గఫర్ విజయాన్ని శుభాకాంక్షిస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. పట్టణ ప్రజలు, కార్యకర్తల మధ్య ఉత్సాహంగా జరిగిన ఈ సన్మానం, యువతలో స్ఫూర్తిని నింపింది.



## కాత్యాయని దేవి అలంకరణలో దుర్గా పోలి పిల్లమ్మ

**మాడుగుల/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మాడుగుల నవర వీధిలో వేంచేసియున్న శ్రీ దుర్గా పోలి పిల్లమ్మ అమ్మవారి వారి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు గురువారం అమ్మవారు కాత్యాయని దేవి వస్త్రాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.



## మానసిక వికలాంగుల సేవలో వాసవి క్లబ్

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అంతర్జాతీయ వాసవి క్లబ్ నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో 300 మంది మానసిక వికలాంగులకు కాలేశ్వరం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వారికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ శ్రీను, క్లబ్ ప్రతినిధులు ఉడ త్రినాధరావు, ఎస్ సోమరాజు, బి రత్నం, పి సంతోష్, ఎస్ శిరీష, ఎస్ మని, బి యశ్వంత్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.




## దసరా నిత్యాన్నదానంకు విశేష స్పందన

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మండలంలోని దామునాపల్లి గ్రామంలో శ్రీ పరదేశమ్మ తల్లి దేవాలయం వద్ద దసరా శరన్నవరాత్రులు సందర్బంగా భవాని భక్తులకు ఏర్పాటు చేసిన నిత్య అన్నదానం నకు నాలుగవ రోజైనా గురువారం శ్రీ వరాహ సాయి సామిల్లు (దామునాపల్లి) యజమాన్యం బి. రమణాజి దంపతులు గురువారం ఆర్థిక సహకారం అందించినట్లు సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు. వేకువ జామునే ప్రత్యేక పూజలు జరిపి, భవానీ లకు భి క్ష ఏర్పాటు చేశారు. శ్రీ పరదేశమ్మ దేవాలయంలో ప్రారంభమైన శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు కాత్యాయిని అవతారంలో శ్రీ కనక దుర్గమ్మకు వేకువ జామునే భక్తులచే సామూహికంగా శ్రీ సూక్త విధానాల్లో పంచామృత హరిద్ర, కుంకుమ అభిషేకాలతో జరిపించినట్లు గురు భవాని తలారి ఈశ్వరరావు తెలిపారు. గ్రామంలోని భవాని దీక్షపరులే కాక ఇతరులకు కూడా అమ్మవారు అన్నప్రసాదాన్ని సంతృప్తిగా అందజేసినట్లు ఉత్సవ కమిటీ తెలియజేశారు.



## సమన్వయంతో గ్రామ అభివృద్ధి కృషి చేయండి

**మాడుగుల/ చోడవరం నీలగిరి వార్తా ప్రతినిధి**

గ్రామ అభివృద్ధికి ఉద్యోగులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీపీ టీవి రాజారాం విజ్ఞప్తి మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఆర్ జి ఎస్ ఏ ఏ పి కార్యాచరణ ప్రణాళిక రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని సర్పంచులను గ్రామ కార్యదర్శిలను ఉద్దేశించి మాట్లాడారు. నేడు 80 శాతం ప్రజలు గ్రామాల్లో ఉన్నారని వారికి కావలసిన బాలుకి సదుపాయాలు సంఖ్యను చూసే బాధ్యత పంచాయతీలపై ఉందని కాబట్టి గ్రామంలో ఏది అవసరమో గుర్తించి వాటి అభివృద్ధికి ప్రజల సమన్వయంతో పనిచేయాలని సూచించారు అవసరమైన పనులను గుర్తించాలని చెప్పారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకుని అభివృద్ధి లక్ష్యాల స్థిరీకరణ దిశగా శిక్షణ ఉద్దేశాలను అమలుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎండిఓ ఏవి గోపాలరావు డిప్యూటీ ఎండిఓ పి సతీష్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం గురువారం సాయంత్రం తో ముగిసింది.





## సమన్వయంతో గ్రామ అభివృద్ధి కృషి చేయండి

**మాడుగుల/ చోడవరం నీలగిరి వార్తా ప్రతినిధి**

గ్రామ అభివృద్ధికి ఉద్యోగులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీపీ టీవి రాజారాం విజ్ఞప్తి మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఆర్ జి ఎస్ ఏ ఏ పి కార్యాచరణ ప్రణాళిక రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని సర్పంచులను గ్రామ కార్యదర్శిలను ఉద్దేశించి మాట్లాడారు. నేడు 80 శాతం ప్రజలు గ్రామాల్లో ఉన్నారని వారికి కావలసిన బాలుకి సదుపాయాలు సంఖ్యను చూసే బాధ్యత పంచాయతీలపై ఉందని కాబట్టి గ్రామంలో ఏది అవసరమో గుర్తించి వాటి అభివృద్ధికి ప్రజల సమన్వయంతో పనిచేయాలని సూచించారు అవసరమైన పనులను గుర్తించాలని చెప్పారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకుని అభివృద్ధి లక్ష్యాల స్థిరీకరణ దిశగా శిక్షణ ఉద్దేశాలను అమలుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎండిఓ ఏవి గోపాలరావు డిప్యూటీ ఎండిఓ పి సతీష్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం గురువారం సాయంత్రం తో ముగిసింది.





## సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా రావులపల్లి రవీంద్రనాథ్

**మార్కాపురం సెప్టెంబర్ 25 నీలగిరి వార్త ప్రతినిధి.**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లో మార్కాపురం ప్రాంతానికి చెందిన రావులపల్లి రవీంద్రనాథ్ కు పార్టీలో అరుదైన గౌరవం దక్కింది. ఆ పార్టీ జాతీయ మహాసభలు ఈనెల 21 తేదీ నుండి 25 వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్ర రాజధాని చండీఘర్ లో అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ మహాసభలో జాతీయ సమితిని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా రావులపల్లి రవీంద్రనాథ్ జాతీయ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన స్వర్గీయ సిపిఐ నాయకులు రావులపల్లి చెంచయ్య కుమారుడనే విషయం అందరికీ తెలిసిందే. రవీంద్రనాథ్ చిన్నప్పటినుండి వామపక్ష భావజాలాన్ని పుణికి పుచ్చుకున్నారు. ఈయన వామపక్ష విద్యార్థి సంఘమైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జాతీయ ఉపాధ్యక్షులుగా బాధ్యతలను నిర్వహించారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏఐటియుసి కి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రవీంద్రనాథ్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

నీలగిరి వార్త
సంపాదకీయం

# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చల్లారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్దాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.

# శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు

## పూర్తిస్థాయికి రెండు జలాశయాలు

## ఆయకట్టు రైతుల్లో ఆనందం

**నాగార్జునసాగర్,సెప్టెంబర్25 నీలగిరి వార్త**

నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

# యధాతథంగా ఇసుక వ్యాపారం

## - దాడులకు చలించని అక్రమార్కులు

**ఆదిలాబాద్,సెప్టెంబర్25 నీలగిరి వార్త**

ఇసుకకు ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో వ్యాపారు లకు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ ట్రాక్టర్‌ను కొనుగోలు చేసి ఇసుక దందాను ఎంచుకుంటున్నారు.ఇసుక రవాణాను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారులు జోరుగా ఇసుక తరలిస్తూ నిల్వ చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా దందా మాత్రం ఆగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ఇసుకను తోడుకుని అమ్ముకోవడంతో వ్యాపారులకు కాసుల వర్షం కురుస్తుంది. ప్రస్తుతం వరదనీరు గంగలోకి రావడంతో ఇసుక తీసే వీలులేక ప్రస్తుతం తాంసి(కె) నుంచి పిప్పల్‌కోటి మీదుగా కప్పర్ల, బండల్‌నాగాపూర్, పొచ్చేర, లేకపోతే సావర్గాం, జంధాపూర్ గ్రామాల మీదుగా జిల్లా కేంద్రానికి ఇసుకను తరలిస్తున్నారు. తాంసి(కె) వద్ద గంగాలోని ఇసుక బాగుండడంతో భారీ రేటు కూడా పలుకడంతో ట్రాక్టర్‌ల యాజమానులు, వ్యాపారులు పెన్‌గంగ నది నుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుకు ట్రాక్టర్ ద్వారా ఒక్కొ ట్రాక్టర్ ద్వారా రెండు ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రింపు ఇసుకను రూ.3 నుంచి నాలుగు వేలకు విక్రయిస్తున్నారు. ఇలా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెన్‌గంగ నుంచి ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నా ఫలితం కానరావడం లేదు. గ్రామాలలో స్థానికంగా ఉన్న చిన్నచిన్న అవసరాల మేరకు ఇసుకను వాడుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని దర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్‌లకు, ఇతర అవసరాలకు ఇసుకను రవాణా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఇసుకు పెన్‌గంగా నది నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తూ ట్రాక్టర్‌లు పట్టుబడితే నామమాత్రంగా జరిమానా విధిస్తూ చూసిచూడనట్లు వ్యవహరించడంతో ఇసుక వ్యాపారులు తమ పంథాను మార్చుకోకుండా ఇసుకను తరలిస్తున్నారు. పెన్‌గంగా నదితీరం నుంచి గంగాపై భాగంలో ఇసుకను రవాణా చేసే వ్యాపారులు ఇసుక డంప్పులను ఏర్పాటు చేసి ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. పెన్‌గంగా నది నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు ఇసుక కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం పెన్‌గంగా నదిలోకి వరదనీరు చేరితే ఇసుక తీసే అవకాశం ఉండదు.. ప్రస్తుతం గంగలో నుంచి కూలీల ద్వారా ఇసుకను తీసుకువచ్చి గంగనది తీరంలో మైదాన ప్రాంతంలో డంపులను ఏర్పాటు చేస్తున్నారు.

దీంతో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇసుకను అక్రమంగా తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఆ వైపుగా చూడకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ పెన్‌గంగాను తోడేయం మానడం లేదు.

# ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలి

## - సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు

**కర్నూలు,సెప్టెంబర్25 నీలగిరి వార్త**

రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్‌లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్‌లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్మడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది

మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.

## అంగన్‌వాడీలపై ప్రభుత్వం దాష్టీకం

## ఇదేనా మహిళలను కోటీశ్వరులను చేయడం

## మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్25 నీలగిరి వార్త**

అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు- అని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా... గుర్తింపు లేదా..? అని ప్రశ్నించారు. ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా..? అని నిలదీశారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుందని అన్నారు.అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కెసిఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీ-చర్లు అని పోస్టును ఉన్నతీకరించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీ-చర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేదని, కానీ బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీ-చర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీ-చర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారని చెప్పారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఇపిఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదని విమర్శించారు. మహాలక్ష్మి పేరిట సిఎం అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారని, రేవంత్‌రెడ్డి మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అరెస్టులు చేసిన అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు బిఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

## అంగన్‌వాడీ పట్ల కర్కశంగా ఉండటం కరెక్టు కాదు

## : హరీశ్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబర్25 నీలగిరి వార్త**

అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అందరినీ నట్టేట ముంచుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా? గుర్తింపు లేదా? ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా? ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుంది అని దుయ్యబట్టారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారు. వారి గౌరవాన్ని పెంచారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదు. మహాలక్ష్మి పేరిట మీరు అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారు. మీ మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరెస్టులు చేసిన అంగన్ వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# 59 మద్యం దుకాణాలకు సంబంధించి 17 మద్యం దుకాణాలను రిజర్వేషన్ క్రింద కేటాయించడం జరిగిందని తెలిపిన

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారము విడియో కాన్ఫరెన్సు హాలు నందు అబ్కారి శాఖ అధ్వర్యంలో చేపట్టిన వికారాబాద్ జిల్లాలో నూతన మద్యం దుకాణాల కేటాయింపు లో ఎస్సి క్యాటగిరి కి 9 , ఎస్ టి క్యాటగిరి కి 2 , గౌడ కులాలకు 6 కేటాయించడము జరిగింది. మిగతా 42 మద్యం దుకాణాలకు ఓపన్ క్యాటగిరి క్రిందకు వస్తాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మూడు లక్షల రూపాయలు (నాన్ రిపెండబుల్ అమౌంట్ )డి డి చలాన్ ద్వార దరకాస్తు చేయవచ్చు నని తెలిపారు. ఈ నెల 26నుండి అక్టోబర్ 18 వరకు అప్లికేషన్లు స్వీకరించ బడునని తెలిపారు. లాటరి ఎంపిక తేది: 23-10 -2025 జిల్లా కాల్లెక్ట్రేట్ కార్యాలయంలో నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,సుపరింతెన్డెంట్ విజయ బాస్కర్ , డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, బి సి వెల్ఫేర్ మాడవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

నీలగిరి వార్త/పరిగి.

పరిగి పట్టణంలో బిజెపి సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా సేవాపక్షంలో భాగంగా గురువారం గాంధీ చౌక్ వద్ద పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరణ చేసి వారి చిత్రపటానికి నమస్కరించి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి కి పటిష్ట పునాదులు వేసిన గొప్ప మహానీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. ఆ మహానీయుని ఆశయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త ఆదర్శంగా తీసుకొవాలని ఉన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, మాజీ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య సార్ , జిల్లా ఓపీసీ మోక్ష ప్రధాన కార్యదర్శి కుందేల శ్రీశైలం, జిల్లా కార్యవర్గ సభ్యులు డీజే ఆంజనేయులు జిల్లా సేవ పక్షం కో కన్వీనర్ విజయ్ కుమార్ పట్టణ కన్వీనర్ కాసుల శ్రీనివాస్ గారు పట్టణ కార్యదర్శి అనిల్ కుమార్, జైశ్రీరామ్,శక్తి కేంద్రా ఇన్చార్జి శక్తి కేంద్రా ఇన్చార్జి గుర్రం రాజు,సాయి మహరాజ్, ఎర్రగడ్డ పల్లి రమేష్, బూత్ అధ్యక్షులు జాక సురేష్ గారు,రాంచందర్ నాయక్, దోమ నరేష్, సురేష్ నాయక్, నవీన్, మధు పట్టణ పదాధికారులు మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ఆపదలో ఉండే అభాగ్యులకు అండగా నిలవడమే! మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యం

## మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కమిటీ ఎన్నిక

## నూతన కమిటీ అధ్యక్షులు గా గుంటక సుబ్బారెడ్డి

మార్కాపురం సెప్టెంబర్ 25 నీలగిరి వార్తా ప్రతినిధి.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం శాఖ కార్యవర్గ సమావేశం కాలేజీ రోడ్ లో గల శుభం కన్వెన్షన్ హాలు నందు బుధువారం సాయంత్రం న అట్టహాసం గా జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా నలుమూలల నుండి వివిధ హోదాలలో ఉన్న మానవతా స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు హాజరై ప్రసంగించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం లో మానవ విలువలు దిగజారి పోతున్న తరుణంలో అది గమనించిన రామచంద్రరెడ్డి పేద ప్రజలకు సేవా చేయాలనే దృఢసంకల్పం తో ఈ సంస్థ ను స్థాపించడం జరిగిందన్నారు.. ఈ సంస్థ ద్వారా ఎజెండా లో రూపొందించుకున్న అంశాలను అమలుపరుచుకుంటూ పేదలకు సేవ చేస్తున్నామన్నారు..

మానవులుగా పుట్టిన మనమందరం తోటి వ్యక్తి కీ సహాయం చేయడానికి తోడ్పడాలని తెలిపారు..అనంతరం పాత కమిటీ కీ వీడ్కోలు పలికి, నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది..నూతన కమిటీ మార్కాపురం శాఖ అధ్యక్షులు గా గుంటక సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..కమిటీ సభ్యుల చేత జిల్లా కమిటీ నాయకులు ప్రమాణస్వీకారం చేయించారు..గత కమిటీ మూడు సంవత్సరాల కాలం నుండి గుంటక వనజాక్షి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు..ఈ కార్యక్రమం లో మానవతా స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు రవీంద్ర రెడ్డి,సోమిశెట్టి శ్రీనివాసులు,యలమందారెడ్డి, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి,నరసింహారావు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



# రంగారెడ్డి జిల్లా కోర్ట్ ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొడ్డు బిక్షపతి గౌడ్ ను సన్మానించిన రంగారెడ్డి జిల్లా కోర్టు కార్యవర్గం సభ్యులు

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 25)

రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఇటీవల నూతనంగా నియమించబడిన బొడ్డు బిక్షపతి గౌడ్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కోర్టు అధ్యక్షుడు శేరి ప్రతాప్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి బాశెట్టి కార్తీక్ అధ్వర్యంలో గురువారం కార్యవర్గ రూములో కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకాన్ని ఉంచి ఈ పదవిలో నియమించినందున, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి, అదేవిధంగా ఈ నియమాకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ శాఖ మరియు ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జీ మదుయాష్కీ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, టిపిసిసి లీగల్ సేల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం తరపున తన నియమాకానికి సహకరించిన తెలంగాణ హైకోర్టు అడిషనల్ అడ్వకేట్ జనరల్ తేరా రజనీకాంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శేరి ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొమ్మూరి గాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాశెట్టి కార్తీక్, కోశాధికారి కరణం ప్రశాంత్, గ్రంథాలయ కార్యదర్శి జక్కుల వెంకటయ్య, మహిళా కార్యదర్శి అమహిళా కార్యదర్శి పలసమ్ అనసూయ గౌడ్, కార్యవర్గ సభ్యుడు సుఖేందర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి పటోళ్ల మాధవరెడ్డి, మాజీ కోశాధికారి నందగిరి వెంకట్ గౌడ్, హయత్ నగర్ కోర్ట్ కార్యవర్గ సభ్యురాలు బొమ్మ మేఘన తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ ఓ సి చెక్కు అందజేత

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 25)

సిఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతో మంది పేదలకు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవ రెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కు చెందిన నిర్మల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అట్టి ఆపరేషన్ కు కావలసిన రూ. 2 లక్షల రూపాయల సీఎం అర్ ఎఫ్ ఎల్ ఓసి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో భారస నాయకులు శ్రీనివాస్ గౌడ్,సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,ప్రతీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

మాడుగుల/చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

పండిట్ దేని దయాల్ ఉపాధ్యాయ 110 జయంతి వేడుకలు గురువారం మాడుగుల్లో ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమాజానికి ఆయన అందించిన సేవలను పార్టీ నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుట్ట గంగయ్య, మండల సంతోష్ సుబ్బలక్ష్మి, వడ్డాది వరలక్ష్మి ,మండల సతీష్, పి నాయుడు, బొమ్మిశెట్టి ప్రసాదు, ఎస్ వెంకటరాజు పాల్గొన్నారు.



# వనస్థలి పురంలో వైభవంగా మధుర బంకిట్ హాల్ ప్రారంభం

ఎల్బీనగర్ నీలగిరి వార్త

వనస్థలి పురం లోని పనామా గోదాం చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన మధుర బంకిట్ హాల్ ను గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంతాల కాలనీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో వనస్థలిపురం బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు చింతల రవి గుప్తా ,బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్ద గోని లక్ష్మి ప్రసన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా దివాస్ జయంతి వేడుకలు

## - బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లేశం

తాండూరు, సెప్టెంబర్ 25

అంత్యోదయ దివాస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం తాండూరు పట్టణంలోని నాగారం నరసింహులు అర్థి దుకాణం లో భారతీయ జనతాదళ్ వ్యవస్థాపకులు అధ్యక్షులు అంత్యోదయ దివాస్, పండిట్ దీందాలు ఉపాధ్యాయ జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఫొటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్ , పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్ ,ప్రహ్లాద్ జాదవ్ , అంతారం కిరణ్ కుమార్, కందనేలీ సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి మంతటి రాజు ,మిట్టి శ్రీనివాస్, చందు కృష్ణ, పటేల్ తాండ్ర నరేష్ , శివాజీ టాగూర్, బబ్లు ప్రభాకర్ గౌడ్, బసవరాజ్ , తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో ఆదికర్మ యోగి అభియన్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డిటిడిఓ చత్రు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను గిరిజనుల కోసం అమలు చేస్తున్నాయి అని అవి వారికి సరిగ్గా అందడం లేదనే కారణంతో అందరికీ ప్రభుత్వ పథకాలు అనే లక్ష్యంతో ఆది కర్మయోగి అభియాన్ ను డిజైన్ చేశారు అని వారు తెలిపారు.గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, జీవనశైలి, పద్దతులు చాలా పురాతనంగా ఉంటాయి అని అడవిని వదిలి బయటకు రావడానికి వారు ఇష్టపడరు అని ఉన్న ఊరిలోనే ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ఆర్థికంగా లబ్ధిపొందేలా ఈ కార్యక్రమం ద్వారా గిరిజనులను చైతన్యపరుస్తారనీ అని ఆయన అన్నారు.గ్రామంలోని గిరిజన యువకులు, మహిళలతో గ్రామంలో, పొలాల గట్ల వెంట గ్రామసభలు నిర్వహిస్తారు. గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, లైవ్లీఉడ్, ఫారెస్ట్, మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్ వాడీ, పాఠశాల భవనాలు, జీవితబీమా, ఆది సురక్ష భీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి, అక్కడికక్కడే వారి నుంచి దరఖాస్తు రాయించుకుని అమలు చేసేలా చర్యలు తీసుకుంటారు అని వారు తెలిపారు. ఐదు సంవత్సరాలు మాస్టర్ ప్లాన్ ప్రకారం గిరిజన అభివృద్ధికి ఈ పథకం దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపీడీవో డానియల్ మండల విద్యాధికారి మాతృనాయక్ మెడికల్ ఆఫీసర్ తప్సమ్ అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి ఏపిఎం విజయలక్ష్మి ఫారెస్ట్ ఆఫీసర్ దసరా బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ శేఖర్ రెడ్డి ఆయా గ్రామాల మాస్టర్ ట్రైనీలు తదితరులు పాల్గొన్నారు.



# గాదిరాయిలోఉచిత నేత్ర వైద్య శిబిరం

మాడుగుల/చోడవరం నీలగిరి వార్తా ప్రతినిధి

మాడుగుల మండలం గాజురాయి గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. విశాఖ శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల సహకారంతో జిల్లా ఆంధ్రప్రభ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం లో 50 మంది నేత్ర రోగులను పరీక్షలు చేసి మందులు అందజేశారు. 15 మందిని నేత్ర శాస్త్ర చికిత్సాకై శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు. గ్రామ సర్పంచ్ పెంటకోట జగన్నాథరావు ఉప సర్పంచ్ గట్రెడ్డి బాబ్జి, పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు తదితరులు సహకరించగా, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ అరుణ , శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం అరుణ్ కుమార్,నర్సింగ్ స్టాఫ్ ఉషారాణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి

## లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

## ఉత్తమ పనితీరు చూపుతున్న అధికారులకు అభినందనలు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు దేవరకొండ నియోజక వర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై దేవరకొండ ఆర్డీవో రమణా రెడ్డి ఆయా మండలాల ఎంపిడిఓ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్ణయించిన లక్ష్యం మేరకు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. దేవరకొండ నియోజక వర్గంలో ఆయా మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు.సంబంధిత ఏఈలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఇండ్ల నిర్మాణ పనులు



వేగవంతం చేయాలని సూచించారు. వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయిస్తున్న అధికారులను అభినందించారు. మిగతా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్లు పూర్తి సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొన్ని మండలాల్లో నిర్మాణాల్లో వేగం పెంచాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి దేవరకొండ ఎంపీడీవో ఎస్ డి డానియల్,,అన్ని మండలాల ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయానికి విద్యుత్ ఇన్వెటర్ పంపిణీ

## - బహుకరణ దాత గజ్వేలి వెంకటేశ్వర్లు

నీలగిరి వార్త పాలకీడు

పాలకీడు మండల తహసీల్దార్ కార్యాలయానికి , 30 వేల రూపాయల విలువ చేసే విద్యుత్ ఇన్వెటర్ ను , అదే మండలం బొత్తల పాలెం గ్రామానికి చెందిన గజ్వేల్లి వెంకటేశ్వరరావు డొనేట్ చేశారు. స్వర్గీయ తన తల్లిదండ్రులు గజ్వేల్లి సైదయ్య, మట్టమ్మ ల జ్ఞాపకార్థం ఈ పరికరాన్ని అందించినట్లు తెలిపారు. తమ కార్యాలయ అవసరాన్ని గుర్తించి. ఇన్వర్టర్ ను అందజేసిన దాతను తహసిల్దార్ కమలాకర్ తమ కార్యాలయాల సిబ్బంది సమక్షంలో స్వీకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, కార్యాలయ సిబ్బంది, సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్, సుజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎం.ఎస్.పి.నడిగూడెం మండల అధ్యక్షులు మిట్టగడుపుల మోషే ఆదరణ కూడికకు హాజరై నివాళులర్పించిన

## ఎం.ఈ.ఎఫ్. జాతీయప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లుమాదిగ

## మిట్టగడుపుల,మోషే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 25

మునగాల:నడిగూడెం మండల పరిధిలోని చాకిరాల గ్రామానికి చెందిన మిట్టగనుపుల మోసే ఆదరణ కూడిక కార్యక్రమానికి బుధవారం హాజరై కుటుంబాన్ని పరామర్శించిన ఎం.ఈ.ఎఫ్.జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లుమాదిగ, ఎం.ఎస్.పి. రాష్ట్రనాయకులు కొండపల్లి ఆంజనేయులుమాదిగ,లు ఈ సందర్భంగా ఎం.ఈ.ఎఫ్.జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ, మిట్టగనుపుల మోసే జాతి కోసం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తనవంతు ముఖ్యపాత్రను పోషించారని,ఆయన లేనిలోటు నడిగూడెం మండలానికి చాకిరాల గ్రామానికి, తీరనిలోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ, మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎం.ఎస్.పి.విహెచ్పిఎస్, అనుబంధ సంఘాలు అన్ని విధాలుగా ఆదుకుంటామని సందర్భంగా వారు అన్నారు,ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లాకన్వీనర్ పందిటి నవీన్ కుమార్, బీఎస్పీ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి మాతంగి ఏసుబాబు, ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు, ఎంఎస్పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, లంజపల్లి కోటయ్య, తదితరులు పాల్గొని మోషే చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు,



# షేక్ బాల సైదా మృతి తీవ్ర విషాదకరం... పార్టీకి తీరనిలోటు

## మాజీ ఎమ్మెల్యే కోదాడ నియోజకవర్గం బి.ఆర్.ఎస్.పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్యయాదవ్"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 25

మునగాల:మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు షేక్ బాల సైదా అకాల మరణం చెందిన తీవ్ర విషాదకరమని మాజీ ఎమ్మెల్యే కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన షేక్ సైదా ఈరోజు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,బాలసైదా బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి బాల సైదా చేసిన సేవలు మరువలేనివని వారి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.వారికుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం, సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు తొగరు రమేష్, మాజీ జడ్పీటిసి కోల ఉపేందర్, ఎల్పి రామయ్య, గ్రామశాఖ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మారం సుధాకర్ రెడ్డి, కొప్పు మంగయ్య, లక్ష్మీనారాయణ, కోటేష్,హనుమయ్య, తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు..



# నేడు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అధికారికంగా బతకమ్మ సంబరాలు

## సాయంత్రం ఐదు గంటలకు బతుకమ్మ సంబరాలు

## బతకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పురపాలక ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ అధికారికంగా నిర్వహించే బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ తెలిపారు. ఈ సంబరాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. పట్టణంలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.కావున ఇట్టి కార్యక్రమములో మెప్మా, అంగన్వాడీ, ఆశావర్కర్లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పట్టణంలోని మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు

# గట్టుప్పల లో పద్మావతి వస్త్రాలయం ప్రారంభం

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 25

గట్టుప్పల్ మండల కేంద్రంలో మాధగోని పద్మా వెంకటేష్ గౌడ్ గారి పద్మావతి టెక్స్ టైల్స్ వస్త్రాలయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు K V S ఫౌండేషన్ అధ్యక్షులు కర్నాటి విద్యాసాగర్, మాజీ సర్పంచ్ లు నామని జగన్నాధం కంపకట్ల సంపత్ తో కలిసి గురువారం ప్రారంభించారు. ప్రొప్రైటర్ మాదగాని పద్మ వెంకటేష్ గౌడ్ వారిని సన్మానించారు.ప్రారంభోత్సవం లో బిఆర్ఎస్ నాయకులు ఇడం కైలాసం,మాజీ సర్పంచ్ పోరెడ్డి ముత్తారెడ్డి, కర్నాటి మల్లేశం,కాంగ్రెస్ నాయకులు బిమాగాని మల్లేష్ గౌడ్, పగిళ్ల శంకర్, కర్నాటి అబ్బయ్య, మాదగాని గోపాల్ గౌడ్, సామల యాదయ్య, దోర్నాల అమరేందర్, సందీప్, నవీన్, ,అజయ్, పత్రికా మిత్రులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లో 2మెడల్స్ సాధించిన చిత్తలూరి ప్రసంశ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 25

మునగాల:23-09-2025 నుండి 25-09-2025 వరకు నాగార్జున యూనివర్సిటీ.ఆంధ్ర ప్రదేశ్ లో జరుగుతున్న 36వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ -2025 లో చిత్తలూరి ప్రసంశ పెంటాథ్లన్ ఈవెంట్ లో సిల్వర్ మెడల్ మరియు 60 mit రన్నింగ్ లో BRONZE MEDEL...తెలంగాణ రాష్ట్రం నుండి రెండూ మెడల్స్ సాధించింది. సూర్యాపేటకి చెందిన చిత్తలూరి ప్రసంశ తండ్రి తన చిన్న తనంలోనే చనిపోయిన తల్లి సునీత పట్టుదలతో తన కూతురును ని ఒలంపిక్స్ లో ఈ దేశానికి బంగారు పతకం తీసుకొచ్చే విధంగా తీర్చిదిద్దడం కోసం ఎన్ని ఆటుపోటులు ఎదురైనా ఎదుర్కొంటూ సాటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ తన కూతురు బంగారు భవిష్యత్తును ఈ దేశానికి ఒలంపిక్స్ పతకం తీసుకురావడం కోసం తన కూతురు కోసం పడుతున్న కష్టాన్ని చూసి పలువురు ప్రశంసిస్తున్నారు.ప్రశంస సాయిగౌతమి కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతూ... వారి ప్రోత్సాహం తో... సూర్యాపేట అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ గద్దం వెంకటేశ్వర్లు,మరియు తూము హనుమంతరావు, వెలుకు వెంకటేష్, సలహా సూచనలతో కోచ్ సమయంలో నాగపూరి రమేష్, (ద్రోణాచార్య అవార్డ్), దగ్గర, సాజి, నాగరాజు, రవీందర్, రాము, లక్ష్మణ్,దగ్గర కోచింగ్ తీసుకుంటూ జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించింది.







# సోమపంగు సుజనకుమార్ పవిత్ర ఆత్మకుశాంతి చేకూరాలి...

## మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్. నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 25

మునగాల:మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్.పార్టీ మాజీ సర్పంచ్ సోమపంగు సైదులు, కుమారుడు సోమపంగు సుజనకుమార్ యాక్సిడెంట్ వల్ల అకాల మరణంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్. నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్, వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్,మునగాల మండల అధ్యక్షుడు తొగరు రమేష్ , మాజీ జెడ్పీటీసీకోల ఉపేందర్, బి.ఆర్.ఎస్.పార్టీ మండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు నాగిరెడ్డి ,ఎల్పి రామయ్య , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాలకు వెంటనే స్థలాలను గుర్తించాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 25

మునుగోడు నియోజకవర్గం లో నూతనంగా ఏర్పాటైన గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె గట్టుప్పల్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని, ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అయితే ప్రస్తుతం గుర్తించిన స్థలం అనువుగా లేనందున మరో స్థలాన్ని వెంటనే గుర్తించి మ్యాప్ తో సహా సమర్పించాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి ని ఆదేశించారు. స్థలం గుర్తింపు తర్వాత ఆయా ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాములు, ఎంపీడీవో వరలక్ష్మి, తదితరులు ఉన్నారు.



# ఎల్. మురళీకృష్ణ గారికి ఆంధ్రకేసరి యూనివర్సిటీ బోర్డు ఆఫ్ స్టడీస్‌లో కీలక పదవి

మార్కాపురం, సెప్టెంబర్ 25 నీలగిరి వార్తా ప్రతినిధి:

ఆంధ్రకేసరి యూనివర్సిటీ, ఒంగోలు %-% పీజీ బోర్డు ఆఫ్ స్టడీస్ (ఎడ్యుకేషన్) కమిటీని యూనివర్సిటీ కొత్తగా పునర్వ్యవస్థీకరించిన సందర్భంగా, కమల డిగ్రీ %ఓ% పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. మురళీకృష్ణ ను ఈ కమిటీలో అంతర్గత సభ్యునిగా రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు.ఈ కమిటీలో వివిధ విశ్వవిద్యాలయాల నుండి ప్రొఫెసర్లు, విద్యా నిపుణులు, విద్యార్థి ప్రతినిధులు సభ్యులుగా ఉండటం విశేషం. బోర్డు ఆఫ్ స్టడీస్ పర్యవేక్షణలో పీజీ విద్యా కోర్సుల రూపకల్పన, పాఠ్యాంశాల ప్రణాళిక, బోధన విధానాల అభివృద్ధి జరుగనుంది.డా. ఎల్ మురళీకృష్ణ నియామకాన్ని విద్యా వర్గాలు హర్షంగా స్వాగతించాయి. వారి అనుభవం, దూరదృష్టి ఈ కమిటీకి అమూల్యమైన తోడ్పాటు అందించనుందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.



# దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణాదేవిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు....తిప్పన

నీలగిరి వార్త/ నల్గొండ బ్యూరో/ సెప్టెంబర్ 25

మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలో శ్రీ సిద్ధి వినాయక దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణ దేవిగా పూజలు అందుకుంటున్న అమ్మవారిని దర్శించుకుని అనంతరం కుర్ర విష్ణు జ్ఞాపకార్థం వారి సతీమణి కుర్ర చైతన్య ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ లిమాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి తో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ ,మాజీ కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాస్, నల్లగంతుల నాగభూషణం,వెంకన్న , కమిటీ అధ్యక్షులు రామ్ యూత్ , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ అనుకూలిస్తే మునగాల మండల జడ్పీటిసి అభ్యర్థిగా బరిలోకి

## - సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 25

మునగాల:త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే మునగాల మండల జడ్పీటిసి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. తనఅభిప్రాయాన్ని నీలగిరివార్త దినపత్రిక రిపోర్టర్ తో పంచుకున్నారు.గత 15 ఏళ్లుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు.నిర్వహించానని. అలాగే క్రీడ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతుగాకృషి చేశానని.తమ గ్రామంలో జరిగే కోదండరామస్వామి కళ్యాణము సందర్భంగా గత 15 ఏళ్లుగా పేదలకు ఉచిత వస్త్రదానం కార్యక్రమం నిర్వహిస్తూ వివిధ గ్రామాలలో ఉన్న పేదలకు వృద్ధులకు వికలాంగులకు. దాతల సహకారంతో ఉచితంగా పంపిణీ చేశామని.గతంలో 200 రూపాయల పెన్షన్లు అర్హులైన వారికి ప్రతినెల 200 రూపాయల చొప్పున మూడు సంవత్సరాలపాటు అందించామని. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ దేవాలయాల కళ్యాణం సందర్భంగా ఆయా పరిధిలో ఉన్న పేదలకు ఉచిత వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించామని. గతంలో ఉమ్మడి ఆకుపాముల గ్రామపంచాయతీ వార్డుసభ్యుడిగా ఉండి ఉమ్మడి గ్రామపంచాయతీలో అభివృద్ధికి తన వంతు కృషి చేశానని వార్డు మెంబర్ల ఫోరం మండలఅధ్యక్షుడిగా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశానని.అలాగే గ్రామాలలో ఉన్న సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ అన్యాక్రాంతమైన. దేవాలయం భూములు.ఆక్రమణ కు గురైన ఇతరత్రా భూములు కాపాడడానికి.ఎన్నో రకాల వినుత కార్యక్రమాలు చేపట్టినట్లు అర్హులైన వారికి సంక్షేమపథకాలు అందించడంలో ప్రత్యేక కృషి చేసినట్లు,ఇలాగ్రామ మండల నియోజకవర్గస్థాయి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపిస్తూ గ్రామ అధికారుల మొదలుకొని గ్రామపంచాయతీ ప్రజాప్రతినిది నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి అధికారుల నేతల వరకు.సమస్యలను తీసుకువెళ్లడం. కరోనా లాంటి విపత్కర సమయాల్లో. బాధితులకు అండగా నిలవడం. కవులను కళాకారులను రచయితలను రైతులను విద్యార్థినీ విద్యార్థులను గ్రామపంచాయతీ సిబ్బంది మరియు వివిధ రకాలుగా. క్షేత్రస్థాయిలో పనిచేసేవారిని సన్మానించడం. అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు ఆపన్న హస్తం అందించడం. నేషనల్ హైవే 65 పై జరిగే ప్రమాదాలను.అరికట్టడానికి ప్రభుత్వాలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత మద్యానికి మత్తుకు బానిసలు కాకుండా.మోటివేషన్ చేయడం పిల్లలు కన్న తల్లిదండ్రుల ను.వృద్ధాప్యంలో. కంటికి రెప్పలా కాపాడే లాగా చైతన్యం చేయడం. ఇలా సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం నిత్యం పరితపించే.సామాన్య సామాజిక కార్యకర్తగా.రాజకీయాలకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ఒక సారి జడ్పీటిసి గాఅవకాశం ఇస్తే మండలంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రజల తరపున పోరాడే వ్యక్తిగా ప్రశ్నించే గొంతు గా.మీకు అన్నివేళలా అండగా ఉంటానని కావున. ఒకసారి మండల ప్రజలను కోరుకుంటున్నట్లు డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు.



# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎస్పీ

## శాంతి భద్రతలకు సీసీ కెమెరాలు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఎస్పీ శరత్ చంద్ర పవార్

దేవరకొండ నీలగిరి వార్త





ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని శాంతి భద్రతల దృష్ట సీసీ కెమెరాలు ఆవశ్యకత ఎంతో ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్అన్నారు.దేవరకొండ పట్టణంలో నూతనంగా మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం పోలీస్ స్టేషన్ కిల్లా పార్క్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు మాట్లాడుతూ నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతికెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారన్నారు.దేవరకొండ నియోజకవర్గంలో గ్రామాలలో మరియు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏఎస్ పి పి.మౌనిక, ద ఆర్డీవో దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి , రూరల్ సీఐ బీసన్న , మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ పట్టణ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్స్ హనుమంతు వెంకటేష్ గౌడ్ , పొన్నబోయిన భూదేవి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామాల వెంకటయ్య గౌడ్, బిక్కు నాయక్, ఎస్సైలు నారాయణరెడ్డి, మౌనిక, భార్గవ్ సెక్యూరిటీ సిస్టం అధినేత కొలుకులపల్లి భార్గవ్, కొలుకుల పల్లి (గెలువయ్య) రామన్ కొలుకులపల్లి కళ్యాణ్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణకు, మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట

నేరాల నియంత్రణ, సుపరిపాలనకై సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు కాప్స్ ఫిట్ నెస్ కేంద్రాన్ని, సబ్సిడరీ పోలీస్ క్యాంటీన్ ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో 24 గంటలు పని చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమం ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతినెల పోలీసులకు సరుకుల కొనుగోలులో ఆదా చేసేందుకుగాను సబ్సిడీ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి పోలీసు తప్పనిసరిగా ఫిట్ నెస్ ని రక్షించుకోవాలన్నారు. పోలీస్ క్యాంటీన్ వల్ల జిల్లాలో సుమారు 1500 మంది పోలీస్ సిబ్బందికి మేలు కలుగుతుందన్నారు. తెలంగాణ పోలీస్ దేశానికి ఆదర్శం అని అలాంటి పోలీసుల గౌరవాన్ని కాపాడేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసాను మరింత ముందుకు తీసుకెళ్లాలని శాంతిభద్రతల పరిరక్షణలో కచ్చితంగా వ్యవహరించాలని ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మహిళల పట్ల అసభ్యకరంగా అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి నిర్మూలనకు కళాశాలలో అవగాహన కార్యక్రమాలను కల్పించాలని విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని నకిలీ విత్తనాల పట్ల చౌకధర దుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యం అక్రమ రవాణా కాకుండా చెక్ పోస్ట్ లను పటిష్టం చేయడమే కాకుండా పోలీసులు గట్టి నిఘా ఉంచాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరియడ్ గ్రౌండ్ నిర్మాణానికి గాను ప్రభుత్వం ద్వారా 30 లక్షలు రూపాయలు నిధులను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పోలీస్ ప్రజా భరోసా ద్వారా మారుమూల గ్రామాల ప్రాంతాలకు వెళ్లి ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు శాంతిభద్రతలు అందిస్తున్నామని రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా 2025 సంవత్సరంలో తగ్గించామని గంజాను అరికట్టడంలో భాగంగా 110 కిలోల గంజా ను స్వాధీనం చేసుకున్నామని సైబర్ నేరాల నియంత్రణ తగ్గిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, అదనపు ఎస్పి,డీఎస్పీలు పోలీస్ సిబ్బంది,అధికారులు, తదితరులు ఉన్నారు.










# పెద్దేరు ద్వారా339 క్యూసెక్కుల నీరు విడుదల

మాడుగుల/చోడవరం నీరగిరి వార్తా ప్రతినిధి

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా గురువారం తెల్లవారుజామున 339 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేసినట్టు పెద్దేరు ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. జలాశయం నీటిమట్టం 137 మీటర్ల కాగా గురువారం తెల్లవారుజామునటికి 1136.40కి చేరుకోవడంతో పాటు జలాశయంలోకి 339 క్యూసెక్కుల నీరు చేరింది. దీంతో స్పిల్ వే ద్వారా 219,ఆర్ఎంసి ద్వారా 60, రాచకట్టు ద్వారా 60 క్యూసెక్కులన్నిటిని విడుదల చేసినట్టు తెలిపారు.



# దసరాకు వచ్చే సరదా తీరకుండానే పరలోకానికి బోరును విలపిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు

మాడుగుల/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



తాతగారింటికి దసరాకి వచ్చిన ఆ చిన్నారికి దసరా సరదా తీరకుండానే భగవంతుడు తనలో చేర్చుకున్నాడు. దీంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. వివరాలు పరిశీలిస్తే మాడుగుల జగ్గన్న చావిడి వద్ద అందరూ చూస్తుండగానే ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆడుతూ ఉన్న ఆ చిన్నారిని వేన్ రూపంలో వచ్చిన మృత్యువు కబలించింది. దీంతో నాలుగేళ్ల గుంపను జయంతి మృతి చెందాడు. మాడుగుల కు చెందిన గుంపాన అచ్యుతరావు కుటుంబంతో జీవనోపాధికై నరవలో ఉంటున్నాడు. అయితే అతనీ చిన్న కుమారుడు జయంత్ దసరా సెలవులకు మాడుగుల తాత గారి ఇంటికి వచ్చాడు. గురువారం ఉదయం ఆ చిన్నారి ఆడుకుంటున్న సమయంలో గోవాడకు చెందిన ఒక బలోరో వ్యాన్ అటుగా వెళుతూ ఆ చిన్నారిని ఢీకొట్టింది. వెంటనే స్థానికులు అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు. అతడు తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలంటూ రోదిస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# దసరా ఉత్సవాల్లో ఇంటింట వాసమాంబ కార్యక్రమం

చోడవరం(ఎలమంచిలి) నీలగిరి వార్తా ప్రతినిధి

ఎలమంచిలి ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు గురువారం అమ్మవారు లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి వాసవాంబ కార్యక్రమంలో భాగంగా వాసవి మహిళలచే సంకీర్తన కార్యక్రమం ఘనంగా జరిగింది.అనంతరం వచ్చిన భక్తులందరికీ మధ్యాహ్నం ఫలహార ప్రసాదం అందజేశారు.





# అంగన్‌వాడీలకు దసరా సెలవులు

## తొలిసారి 8 రోజుల పాటు మంజూరు

హైదరాబాద్,సెప్టెంబర్25నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నెల 27 నుంచి అక్టోబర్ 4 వరకు ఎనిమిది రోజుల పాటు- దసరా సెలవులు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్వాడీల చరిత్రలో తొలిసారిగా దసరా సెలవులు ఇవ్వడం ఇదే ప్రథమం. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే దసరా, బతుకమ్మ పండగలు జరుపుకునే విధంగా దసరా సెలవులు మంజూరు చేయాలని ఐఎన్టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి.అన్నపూర్ణ, ఇతర ప్రతినిధుల బృందం మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిసి ఇటీ-వల విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క సెలవులు మంజూరు చేయించారు.

# ప్రభుత్వాసుపత్రి పై పర్యవేక్షణ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు రికార్డులను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్. శ్రీనివాసరావు గురువారం పర్యవేక్షించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల్ని వారికి అందుతున్న సేవలపై రోగులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తమకు అందుతున్న వైద్యం, సేవలపై రోగులు తెలిపిన విషయాలను అధికారులు తెలుసుకున్నారు. పారిశుద్యో ఆస్పత్రిలో వార్డులన్నీ తనిఖీలు చేసి పారిశుధ్య నిర్వహణ ఇతర సేవలపై ఆరా తీశారు. వైద్యుడిగా మనము చేసే వైద్యం ఒక ప్రాణాన్ని కాపాడడమని, రోజులు వారి బంధువులు వైద్యుల్ని భగవంతుడు లా కొలుస్తారని, వాటి విలువ కాపాడుకోవాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్నెంట్ దినేష్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# డివిజన్ లలో వేగవంతం గా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలి

నగర మేయర్ గుండు సుధారాణి

"ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" ప్రోగ్రాం లో పాల్గొన్న మేయర్ కమిషనర్

వీధులు ఊడ్చి చెత్త తొలగించిన మేయర్ కమిషనర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డివిజన్ లలో వేగవంతం గా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.గురువారం సందర్భం గా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బల్దియా పరిధి ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కన్నె మూల గణపతి ఆలయ ప్రాంతం నిర్వహించిన "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" ప్రోగ్రాం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వీధులను ఊడ్చి చెత్తను ఎత్తడం జరిగింది.ఈ సందర్భం గా చెత్త తొలగింపు పై చేపట్టిన అవగాహన ర్యాలీ లో మేయర్ కమిషనర్ పాల్గొన్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమం 2017 నుండి కొనసాగుతుందని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ /అక్టోబర్ మాసాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని కార్యక్రమంలో భాగంగా ఒక ప్రాంతం లో ఏడు రోజుల కంటే ఎక్కువ కాలం పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి వాటిని తొలగించడంతోపాటు ఆ ప్రాంతాన్ని అందం గా తీర్చి దిద్దడం జరుగుతుందని వార్డులలో గార్బేజ్ వర్ణరేబుల్ పాయింట్స్( జీ వి పి) లను శుభ్రం చేసుకోవడంతో పాటు మళ్ళీ ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చూడడం స్వచ్ఛతాహి సేవా ప్రధాన ఉద్దేశం అని ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమ నిర్వహణ లో భాగం గా పారిశుధ్య, అర్బన్ మలేరియా,డి ఆర్ సి సి సిబ్బంది పాల్గొని ఆరు నెలలుగా పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి తొలగించడం జరిగిందని ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడంతో పాటు అక్కడ మొక్కలు నాటడం( ప్లాంటేషన్)జరుగుతుందని కేవలం ఈ కార్యక్రమాలే కాకుండా సఫాయి మిత్రల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ క్యాంపు ఏర్పాటు తో పాటు జనసంచారం ఉండే ప్రాంతాలైన పార్కులు ఆలయాలు హాస్టల్ లలో స్వచ్ఛతాహి



సేవా కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతాలను శుభ్రంగా చేయాలని జీరో వేస్ట్ కార్యక్రమంలో భాగంగా నగరంలో ఏమైనా సభలు సమావేశాలు శుభకార్యాలు ఫంక్షన్ లు జరిగినప్పుడు సింగిల్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా చూడడంతో పాటు తడి పొడి చెత్తను వేరుగా సేకరించి తడి చెత్తతో కంపోస్ట్ ఎరువును తయారు చేయడమే కాకుండా పొడి చెత్తను రీసైక్లింగ్ కు పంపించడంతో పాటు ఆయా డివిజన్లో ఉండే ఎన్జీవోలు స్థానిక కాలనీ అసోసియేషన్లు స్వయం సహాయక మహిళా బృందాలు ఎస్ హెచ్ జీ అందరినీ భాగస్వాములను చేస్తూ నగర పరిశుభ్రతకు దోహదం చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ లో మేయర్ కమిషనర్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు హెల్త్ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీనరీ పనుల ఏర్పాటు పై దృష్టి సారించండి నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరం లో పూర్తి స్థాయి లో గ్రీనరీ పనుల ఏర్పాటు పై దృష్టి సారించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో వివిధ విభాగాల అభివృద్ధి పనుల సమీక్ష పై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని సెంట్రల్ మీడియం పనులు, పార్క్ లతో పాటు ఇతర గ్రీనరీ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని, ఇంజనీరింగ్ సంబంధిత పనులలో భాగం గా టెండర్లు, అగ్రిమెంట్ లు పూర్తి చేసి ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకొని మాట్లాడుతూ టెండర్లు పూర్తి అయిన పనులకు సంబంధించి వెంటనే పనులు మొదలు పెట్టాలని టెండర్లు పూర్తి కానీ పనులకు వెంటనే టెండర్లు ఆహ్వానించాలని సెంట్రల్ మీడియన్ లలో దెబ్బతిన ప్రాంతాలను పునరుద్ధరించి కొత్త గా గ్రీనరీ లేని ప్రాంతాలను గుర్తించి ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మాధవి లత డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.



## పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

భీమదేవరపల్లి లో మార్పాటి సుధా అనే ఇందిరమ్మ

ఇల్లు లబ్ధిదారు గృహప్రవేశంలో పాల్గొన్న

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ పండగ వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికుల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు నిర్మించుకున్న నూతన గృహంలోనికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథి గా హాజరు కాగా గురువారం గృహప్రవేశం చేశారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం భీమదేవరపల్లి లో మార్పాటి సుధా అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఇంటి ప్రారంభోత్సవం చేశారు.

తమ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు సుధా అశోక్ రెడ్డి దంపతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసిన లబ్ధిదారు మార్పాటి సుధా దంపతులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజు, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.



## చోరీలకు పాల్పడిన నిందితులకై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని వారిని అరెస్ట్ చేసి నిందితుల నుండి చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నప్పుడే ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం, గౌరవం పెరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన చోరీలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వ్యామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందుబాటులో వుందాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని. పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది రోటేషన్ పద్దతిలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం మొక్కలు పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం వారంలో ఒక రోజు శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏసిపిలు శుభం, చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి, సురేష్‌కుమార్ తో పాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.



## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో పాల్గొన్న

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ కన్వీనర్ - మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మ రావు హాజరయ్యారు. వారితో పాటు పాల్గొని దీన్ దయాల్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అనంతరం ముఖ్య అతిధి మార్తినేని ధర్మ రావుని శాలువతో సత్కరించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ.అనంతరం డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ దీన్ దయాల్ దీనదయాళ్ ఉపాధ్యాయ పండిట్ జీ అనే బిరుదుతో ప్రసిద్ధి చెందారు, ఒక భారతీయ రాజకీయ నాయకుడు, సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు భారతీయ జనతా పార్టీ బి జే ఎస్ యొక్క అగ్రగామి అయిన భారతీయ జనసంఘ్ బి జె ఎస్ రాజకీయ పార్టీ నాయకుడు. హిందూత్వ పునరుజ్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ 1940లలో 'జాతీయ విధులు' అనే అర్థం వచ్చే రాష్ట్ర ధర్మ అనే మాసపత్రికను ప్రారంభించారు. కొన్ని సాంస్కృతిక-జాతీయవాద విలువలను సర్వోదయ అందరి పురోగతి స్వదేశీ స్వయం సమృద్ధి వంటి అనేక గాంధేయ సోషలిస్ట్ సూత్రాలతో తన ఒప్పందాన్ని చేర్చడం ద్వారా జనసంఘ్ యొక్క అధికారిక రాజకీయ సిద్ధాంతం, సమగ్ర మానవతావాదాన్ని రూపొందించడంలో ఉపాధ్యాయ ప్రసిద్ధి చెందారు. పోటీ చేసిన మొదటిసారే ముగ్గురు పార్లమెంట్ సభ్యులు గెలిచి, కాంగ్రెస్ పార్టీకి దీటైనా ప్రతిపక్ష పార్టీగా పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కుసుమ సతీష్ , రత్నం సతీష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్ , జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ , ముంద్రాతి వెంకటేశ్వర్లు, గట్టిగొప్పుల రాంబాబు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన అన్ని సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఉత్సవం కావున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.



## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో పాల్గొన్నశివనగర్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం వరంగల్ లోని దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన(%ణణఖ+ఫ్%) కార్యాలయం లో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల,పూలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ దీన్ దయాల్ దీనదయాళ్ ఉపాధ్యాయ పండిట్ జీ అనే బిరుదుతో ప్రసిద్ధి చెందారు,ఒక భారతీయ రాజకీయ నాయకుడు, సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు భారతీయ జనతా పార్టీ బి జె ఎస్ యొక్క అగ్రగామి అయిన భారతీయ జనసంఘ్ బి జె ఎస్ రాజకీయ పార్టీ నాయకుడు. హిందూత్వ పునరుజ్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ 1940లలో 'జాతీయ విధులు' అనే అర్థం వచ్చే రాష్ట్ర ధర్మ అనే మాసపత్రికను ప్రారంభించారు.కొన్ని సాంస్కృతిక-జాతీయవాద విలువలను సర్వోదయ అందరి పురోగతి స్వదేశీ స్వయం సమృద్ధి వంటి అనేక గాంధేయ సోషలిస్ట్ సూత్రాలతో తన ఒప్పందాన్ని చేర్చడం ద్వారా జనసంఘ్ యొక్క అధికారిక రాజకీయ సిద్ధాంతం,సమగ్ర మానవతావాదాన్ని రూపొందించడంలో ఉపాధ్యాయ ప్రసిద్ధి చెందారు. పోటీ చేసిన మొదటిసారే ముగ్గురు పార్లమెంట్ సభ్యులు గెలిచి, కాంగ్రెస్ పార్టీకి దీటైనా ప్రతిపక్ష పార్టీగా పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారు అని అన్నారు. %ణణఖ+ఫ్% విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఖాది వస్త్రాలు కొనుగోలు చేయడం జరిగింది.తదనతరం మాకే నామ్ పే ఏక్ పేడ్ అమ్మ పేరిట ఒక మొక్కను నాటారు.

ఈ కార్యక్రమంలో సేవా పక్ష మండల కో కన్వీనర్ తోట సాగరిక , ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పోషాల సతీష్ , ఓబీసీ మోర్చా 34వ డివిజన్ అధ్యక్షులు బోడకుంట్ల శివశంకర్ , 34 డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ కందుకూరి విజయ్ కుమార్ , %ణణఖ+ఫ్% సెంటర్ ప్రాజెక్ట్ మేనేజర్ పరిమళ అమృత గారు, సెంటర్ ఇన్చార్జ్ దార భాస్కర్ గారు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ ఎమ్మార్వో ని మర్యాదపూర్వకంగా కలిసిన 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల ఖిలా వరంగల్ మండల రెవెన్యూ కార్యాలయమునకు బదిలీపై విచ్చేసిన తహశీల్దార్ ఎ క్బాల్ కి 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకె ను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని విధాల అనుభవం కలిగిన తమరు ఖిలా వరంగల్ మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చు సంక్షేమ పథకాలు అందించుటకు కృషి చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి తహసిల్దార్ ఎక్బాల్ ని కోరి నారు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శెట్టి మోహన్, కుండె రాజు , తవటం నరసింహులు తదితరులు ఉన్నారు.



## మోడీ జన్మదిన వేడుకల సేవా పక్షం సందర్భంగా తల్లి పేరు మీద ఒక మొక్కనాటి, శ్రేణులకు ఖాదీ వస్త్రాలను బహుకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పన్నాల వెంకటరమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మోడీ జన్మ దినం సందర్భంగా సేవ పక్షం లో భాగంగా తల్లి పేరు మీద ఒక్క మొక్క కిసాన్ మోర్చ అధ్యక్షుడు బైరి నాగరాజు ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి అతిధిగా హాజరు కాగా వారితో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరై మొక్కలు నాటడం జరిగింది.

అనంతరం స్థానిక చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా వరంగల్ లోని ఖాధీభండారు ను సందర్శించి కొనుగోలు చేసి నాయకులకు, కార్యకర్తలకు బహుకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ , ఎరుకుల రఘునా రెడ్డి, అపురూప సాయి నేత, గడల కుమార్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ, గట్టికొప్పుల రాంబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, అల్లి అజయ్ , జెట్లింగ్ శివప్రసాద్, కారంపూడి ఉమేష్ నేత,జక్కన్న తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# స్వచ్ఛతతోనే అందరికీ ఆరోగ్యం

## - గడ్డం సమ్మయ్య పద్మశ్రీ అవార్డు గ్రహీత

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్వచ్ఛ స్వచ్ఛ మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా ఏవి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చారిత్రాత్మ కిలా వరంగల్ లో ఆర్కెలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఏవివి ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛ మహోత్సవంలో భాగంగా "ఏక్ దిన్ ,ఏ గంట, ఏక్ సాత్ "అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ప్రముఖ కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ గడ్డం సమ్మయ్య గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి చారిత్రాత్మకమైన ఈ ప్రదేశంలో పాల్గొనడం మనందరి అదృష్టమని పరిశుభ్రతతోనే మనం అందరం ఆరోగ్యంగా ఉంటామని ఇంటిని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా మనకు ఈ సీజన్లో వచ్చే రోగాలు ముఖ్యంగా దోమల నుండి వచ్చే రోగాలు ఆ పరిశుభ్రతతోనే వస్తాయని కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ ప్రోగ్రాం లో పాల్గొని తమ ఇంట్లో, వాడలో చుట్టుపక్క ప్రాంతాల్లోనీ ప్రజలను చైతన్య పరచవలసినదిగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ముఖ్య ఆఫీసర్ హెచ్ ఆర్హె ఆరు దేశాయి, అసిస్టెంట్ ఆర్కియాలజీ ఆఫ్ ఇండియా ఇంజనీరు కృష్ణ చైతన్య, కన్జర్వేషన్ అసిస్టెంట్ గోల్కొండ గోల్కొండ ఎం మల్లేశం , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, గైడ్ రాజు సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్ ,సాత్విక్, చిరంజీవి, శివ, ఫయాజ్, సాయి హర్షిత్, క్రాంతి, మన్మిత ,నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రుల్లో నాలుగో రోజు

## మహాలక్ష్మి అమ్మవారిగా అలంకరణ, సూర్యప్రభ వాహనం, హంస వాహనంలో ఊరేగింపు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకతీయల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహాలక్ష్మి గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్రదీక్ష తీసుకొనిన సాధకుడు మంత్రానుష్ఠానం చేస్తుండగా అమ్మవారు ధనమూలమిదం జగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుష్ఠానం పట్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్ని స్తుంది అనటానికి సంకేతంగా అమ్మవారిని మహాలక్ష్మి గా అలంకరించడంలోని నేపథ్యం.నవరాత్రులలో మహాలక్ష్మీరూపం లో దర్శించిన భక్తులకు అఖండలక్ష్మీ ప్రాప్తి కలిగిస్తుంది. నవదుర్గా కల్పోక్త నవరాత్ర పూజా విధానాన్ని అనుసరించి అమ్మవారిని కూష్మాండీ గిరిజా క్రమాలలో పూజారాధనలు జరిపారు. ఈ రోజు సాధకుని మనస్సు అనాహత చక్రం నందు స్థిరమౌతుంది. కావున ఈ దినమున సాధకుడు మిక్కిలి పవిత్రమైన మనస్సుతో కూష్మాండాదేవి స్వరూపాన్ని ధ్యానిస్తూ పూజలు జరపాలి. తద్వార అమ్మవారు భక్తుడి ఉపాసనకు పరితృప్తయై అసరీ శక్తులను భక్తులనుండి దూరం చేస్తుంది. గిరిజా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకులకు సకల సౌభాగ్యాలు ప్రాప్తింప జేస్తుంది. ఈరోజు అమ్మవారిని ఉదయం సూర్యప్రభ వాహనం మీద సాయంకాలం హంస వాహనం మీద ఊరేగింపు జరిపారు. ఉదయం సూర్యప్రభ వాహనం మీద సావిత్రిగా అలంకరించి సాయంకాలం హంస వాహనంపై బ్రాహ్మీమాతగా అలంకరించి ఊరేగించారు. సూర్యప్రభ వాహనం మీద సావిత్రి మాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించిన వారికి ధర్మ శ్రద్ధ ఏర్పడుతుంది. యతో ధర్మ స్థతో జయః అని కదా శాస్త్ర వచనం. ధర్మాన్ని నమ్ముకున్నవాడు విజయం సాధిస్తాడు. అట్లాగే హంస వాహనం మీద బ్రాహ్మీమాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన మేధాశక్తి కలిగి ఉంటాడు. మంచి, చెడు విచక్షణ కలిగి ఉంటారు.

ఈరోజు కార్యక్రమాలకు ఉభయ దాతలుగా నాగభూషణం శ్రీదేవి దంపతులు శ్రీకళ సారీస్ అండ్ ఫ్యాబ్రిక్స్ హనుమకొండ వారి అధినేతలు పింగిలి పవన్ కుమార్ రెడ్డి శ్రీలత దంపతులు వ్యవహరించారు.దేవాలయానికి తైలవర్ణాలంకరణ చేసిన దాతలు శ్రీ కుందూరు వినయ్ నారాయణరెడ్డి దంపతులకు అమ్మవారి దర్శనం అనంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి దేవాలయ ధర్మకర్తలు అమ్మవారి శేష వస్త్రాలను బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు దేవాలయానికి పోటెత్తారు.సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.





# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్,25:**

జిల్లాలో అనారోగ్యం బారినపడ్డ బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గురువారం పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సుమారు 12 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు విడుదల కాగా వాటిని బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ఎస్ కార్పొరేటర్లు తోట రామారావు, తోట వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు పసుపులేటి నాసరయ్య, పగడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

**ములుకనూరు రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, వివిధ దశల్లో ఇండ్ల నిర్మాణాలు ఉన్నాయన్నారు. రెండో విడతలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకుంటే వాటిని స్వీకరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,తదితర సంక్షేమ పథకాలను ప్రజా పాలన ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, భీమదేవరపల్లి, వేలేరు తహసిల్దార్లు రాజేష్, కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.కొత్తపల్లిలో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం ను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఆర్డీవో రాథోడ్ రమేష్, విద్యుత్ శాఖ అధికారుల సమక్షంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అనంతరం విద్యుత్, రహదారుల శాఖ అధికారులతో మంత్రి మాట్లాడారు.



# మాకు న్యాయం చేయండి

**ప్రాణాపాయంలో ఘరానా దొంగలు**

**బంగారం నగలు మాయం చేశారు**

**వేధిస్తున్న పోలీసుల నిర్లక్ష్యం**

**విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 25 :**

టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోడేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి, మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని, ఇంటూరి ధనలక్ష్మి ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మి మాట్లాడుతూ... అక్టోబర్ 14, 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు డీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి, తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, మా బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులు పోయాయని, అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు. వైద్యం చేయించుకోవడానికి రూ. 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదని, పట్టించుకోకుండా మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి, న్యాయం చేయాలని వేడుకుంది.

యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్లో హాస్పటల్ వరకు వచ్చిందని, మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్, అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని, వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని, కేసును దర్యాప్తు చేయాల్సిన పోలీసులు ఆ కేసును నీరు కార్చి క్లోజ్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తనకు అన్యాయం ఎదురైందని, ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారం నగలు చోరీ చేసిన అంబులెన్స్ డ్రైవర్ పై అదేవిధంగా అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు.




# వరంగల్ లో రెచ్చిపోతున్న గంజాయి బ్యాచ్ బయటకు వెళ్లాలంటే వణుకుతున్న ప్రజలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ లక్ష్మి టౌన్ షిప్ లో రాత్రి వేళల్లో గంజాయి మత్తులో హల్ చల్ చేస్తున్న యువకులు ప్రశ్నిస్తే ఏకంగా కాలనీ ప్రసిడెంట్ పైనే అర్ధరాత్రి దాడి వృద్ధుడు అని చూడకుండా విచక్షణ రహితంగా దాడి సీసీ పుటజ్ తో పోలీసులకు పిర్యాదు చర్యలు తీసుకోవడంలో పోలీసుల జాప్యం. లక్ష్మి టౌన్ కాలనీ వాసులు పోలీసులు చర్యలు తీసుకొని గంజాయి బ్యాచ్ నుంచి రక్షించాలని పోలీసులను అభ్యర్థిస్తున్నారు.



# నిజాయితీగా పని చేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా నిన్నటి రోజు పదవి బాధ్యతలు చేపట్టిన కే శ్రీధర్ రావు గురువారం సిపి క్యాంప్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకాన్ని తగ్గట్లుగా పని చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని నూతన ఇన్స్ స్పెక్టర్ కు తెలియజేశారు.




# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## గౌరీమాతకు పూజలు నిర్వహించిన ఆదనవు కలెక్టర్, డిఆర్ ఓ, అధికారులు, మహిళలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం జిల్లాకలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యంత్రాంగం, తెలంగాణ గజిటెడ్, నాన్ గజిటెడ్, రెవిన్యూ, 4వ తరగతి ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు.

ఆదనవు కలెక్టర్. సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా అధికారులు, తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఉద్యోగినులు ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు.

ఈ సందర్భంగా అన్ని శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ ఉత్సవాల్లో టిజిఓ సంఘం జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి, టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు రాం కిషన్, 4వ తరగతి రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, కలెక్టరేట్ ఏ.ఓ విశ్వ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# నాలుగవ రోజు కాత్యాయిని మహాదేవి అవతారంలో

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

అస్మత్ గురువరేణ్యులు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతో.తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన అమ్మలగన్నమాయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ





మహాసరస్వతీ స్వరూపిణీ శ్రీ భవానీ (భువనేశ్వరి) అమ్మవారి శరన్నవరాత్ర ఉత్సవములను పురస్కరించుకొని ఈ రోజు భవానీ అమ్మవారు కాత్యాయిని మహాదేవి స్వరూపములో అలంకృతురాలై కూష్మాండా మహాదేవిగా పూజలందుకొని భక్తులను అనుగ్రహిస్తున్న జగన్మాతను దర్శించి అనుగ్రహాశీస్సులు పొందారు.యజ్ఞం సంపత్కుమార శర్మ(ప్రధానార్చకులు)ఆలయ కమిటి :.సుతారి అంజయ్య (అధ్యక్షులు) బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)బెల్దె విశ్వనాథం (కోశాధికారి)కార్యవర్గ సభ్యులు(శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము, పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),మరియు పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు కామారెడ్డి పట్టణ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# నాలుగవ రోజు కాత్యాయిని రూపంలో అమ్మవారి దర్శనం

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**

రామారెడ్డి మండల కేంద్రంలో దుర్గ మాత శరన్నవరాత్రులను ఘనంగా భక్తి శ్రద్దలతో పూజిస్తున్నారు. గురువారం రోజు కాత్యాయిని రూపంలో పూజలు నిర్వహించారు. భవాని మాల ధరించిన భక్తులు ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమంలో పాల్గొని వారు అమ్మవారి సేవకులుగా పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం రోజు కాత్యాయిని రూపంలో అమ్మవారికి రామారెడ్డి యూత్ పోస్ట్ ఆఫీస్ వద్ద పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో దుర్గామాత ఉత్సా కమిటీ సభ్యులు మరియు రామారెడ్డి గ్రామ ప్రజలు యువకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉమ్మడి మండలలా సమావేశాన్ని బహిష్కరించిన ఫీల్డ్ అసిస్టెంట్లు

## పండుగ పూట జీతాలు లేక అవస్థలు ఫిల్డ్ అసిస్టెంట్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ అర్బన్ చందుర్తి బోయినిపల్లి మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం జరిగిన సమావేశాన్ని బహిష్కరించారు గత మూడు నెలలుగా జీతాలు అందక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు పండగ రోజున కూడా జీతం లేక జీవనం గడవడం లేదు కుటుంబాలతో పండగ జరుపుకోలేకపోతున్నాం ఇలాంటి పరిస్థితుల్లో సమావేశాలకు హాజరయ్యే పరిస్థితి లేదు అందుకే ఈ రోజు సమావేశాన్ని బహిష్కరించాల్సి వచ్చింది అని అసిస్టెంట్లు స్పష్టం చేశారు తమ సమస్యలను డిఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లుతూ తక్షణమే పెండింగ్‌లో ఉన్న జీతాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులు నేదురి మధు ప్రధాన కార్యదర్శి ఆవునూరి వెంకటేష్ జిల్లా కోశాధికారి ఎడెల్లి మహేందర్ చందుర్తి మండల అధ్యక్షుడు గసికంటి జోసెఫ్ వేములవాడ అర్బన్పాల్గొన్నారు అధ్యక్షులు మరియు అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బాలనాగు

**కరీంనగర్, నీలగిరి వార్త సెప్టెంబర్, 25**

నానాటికి పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీమతి బాలనాగు అన్నారు.

"స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ బిజినెస్ కార్యాలయ అధికారులు సిబ్బందితో కలిసి 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' నినాదంతో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకర సమాజాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. పర్యావరణాన్ని కాపాడడాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అంతర్భాగంగా చేసుకోవాలని సూచించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏడాదిలో 100 గంటలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రమదానం కోసం వెచ్చిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వ్యాపార ప్రాంతీయ కార్యాలయాలు, 934 శాఖలతో కొనసాగుతున్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలో చురుకుగా పాల్గొంటున్న విషయాన్ని గుర్తు చేశారు.

కేంద్ర ప్రభుత్వం 50%, ఎస్బిఐ 35%, రాష్ట్ర ప్రభుత్వం 15% వాటాతో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో సేవలు అందిస్తున్న టీజీబి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 73,791 కోట్ల వ్యాపారంపై 675 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిందన్నారు.'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో భాగంగా వర్షాన్ని లెక్కచేయకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెదారాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సిఎంబి విజయ్ సింగ్, ఎస్ ఎం ఓ సుబ్బారావు, చీఫ్ మేనేజర్ రమణారెడ్డి,సీనియర్ మేనేజర్ మురళీధర స్వామి, మేనేజర్ కొండపల్కల వేణుమాధవ్ , సాయి కిరణ్ రెడ్డి, పలువురు మేనేజర్లు, రీజినల్ బిజినెస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దీనదయాళ్ జయంతి వేడుకలు

## - బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దీన్‌దయాళ్ జయంతి వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ మరణం అనంతరం పార్టీని ముందుకు నడిపి బీజేపీకి పునాదులు వేసినవారు దీన్‌దయాళ్ అని గుర్తుచేశారు కార్యక్రమం కన్వీనర్ పిస్నింటి హనుమాన్లు ఆయన ఉపాధ్యాయుడిగా పండిట్‌గా చేసిన సేవలను కొనియాడారు రేగుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆయన పుట్టుక దేశానికి గర్వ కారణమని తెలిపారు కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న జవ్వాజి శేఖర్ అన్నం నరసయ్య గుడిసె మనోజ్ నేరెళ్ల సాయి కిరణ్ బిల్లా కృష్ణ మంత్రి రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఆధ్వర్యంలో పోషణ మాస వారోత్సవాలు

## - వేములవాడ భగవంతరావునగర్ అంగన్వాడీ కేంద్రలలో వారోత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం భగవంతరావునగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు పోషకాహారం పై అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైనా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ ఆకు కూరలు కూరగాయలు మరియు తృణ ధాన్యాలు మన ఆహారం లో ఎక్కువగా తీసుకోవాలని ఉప్పు నూనె చక్కెర చాలా తక్కువ మోతాదు తీసుకోవాలని తెలియజేసినారు బాల్య వివాహాలు చిన్న పిల్లలపై జరిగే దాడులకు గురించి 1098 నెంబర్ కు తెలియజేయాలని ఐసిపిఎస్ కోఆర్డినేటర్ స్రవంతి తెలియజేయాలని ఈ కార్యక్రమానికి సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ అంజమ్మ మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త రోజా ఐసిపిఎస్ కోఆర్డినేటర్ స్రవంతి రమణ అంగన్వాడీ టీచర్ భారతి కేంద్రలలో పోషణ మాస కార్యక్రమలు నిర్వహించడం జరిగింది గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు మరియు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి ప్రజలను చల్లంగా చూడమని అమ్మవారి కోరుకున్న

## ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా ఏడుపాయల దుర్గామాతను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వర్షాల వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గం అతలాకుతులమైందని వర్షాల నుంచి ఎల్లారెడ్డి ప్రజలను కాపాడాలని ఎల్లారెడ్డి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు యువ నాయకులు పాల్గొన్నారు



# సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేసిన భానుప్రకాశ్

## ఇద్దరు బాధితులకు సకాలంలో రక్తం అందజేత

## ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాస్ సిద్దిపేట్ ప్రభుత్వ వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు నుసంప్రదించడంతో సిద్దిపేట్ కు చెందిన స్వాములపల్లి భానుప్రకాష్ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని, మెదక్ జిల్లా నార్సింగ్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై కొల్లుగారి నరసింహ కు బి పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.




ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్యశాలలో చికిత్సల నిమిత్తమై పది మంది వరకు వివిధ గ్రూపుల రక్తము కోసం సంప్రదించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరం రక్తదాతల సహకారంతో అందజేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.నేటి సమాజంలో ఇప్పటికి రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని,కొన్ని సందర్భాల్లో బాధితుల కుటుంబ సభ్యులు కూడా రక్తదానానికీ ముందుకు రావడం లేదని అన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి వివరాలను 9492874006 కు పంపించాలని అన్నారు.

# వాళ్ళ వేడుకల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి మండలం సోమార్పేట గ్రామానికి చెందిన ఎండి బషీర్ చిన్న కూతురు నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మరియు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మిత్రులు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు శుభాశీస్సులు తెలియజేశారు



# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి ఆయన కు బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి .. ఘన నివాళులు అర్పించారు.. అనంతరం పండిత్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా మొక్కలు నాటారు వారితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు విట్టల్ జిల్లా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు నవీన్ నాయక్ మరియు బిజెపి కార్య కర్తలు నాయకులు పాల్గొన్నారు...



# రాజన్న సిరిసిల్ల జిల్లా లో మద్యం షాపుల రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు

**జిల్లాలో మొత్తం 48 దుకాణాలు..గౌడ్లకు 9 ఎస్సీలకు 5 కేటాయింపు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ శాఖ ఎస్సీ బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో డ్రా ను గురువారం కలెక్టర్ చేపట్టారు జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని వాటిలో గౌడ్లకు 9 ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు రౌండ్ల వారిగా డ్రాను తీశారు.

## ఎస్సీలకు డ్రా పద్ధతిలో వచ్చిన దుకాణాల నంబర్లు14, 28, 34, 40, 43

**గౌడ్లకు డ్రా పద్ధతిలో వచ్చిన 9 దుకాణాల నంబర్లు 02,15,17,18, 33,36,38,46,48 సెప్టెంబర్ 26 నుండి**

ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్ అప్లికేషన్లు స్వీకరించనున్నారు. అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల అక్టోబర్18వ తేదీ కాగా వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య సీఐలు తదితరులు పాల్గొన్నారు.



# నాలుగవ రోజు కాత్యాయని దేవి గా దర్శనం

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**

రామారెడ్డి గ్రామంలో రథాల గైన్ వద్ద దుర్గ మాత నెలకొల్పడం జరిగింది. నాలుగవరోజు దుర్గ మాత భక్తులు మరియు భవాని మాల ధరించినవారు ఘనంగా పూజలు నిర్వహించారు. గురువారం రోజు అమ్మవారు కాత్యాయని దేవి రూపంలో పూజలు నిర్వహించారు. రథాల గైన్ దుర్గామాత వద్ద యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు.



# చందుర్తి మండల కేంద్రంలో జరిగిన దేవీ నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్న చల్మెడ

**అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే ఊరంతా కదిలి అమ్మవారికి బోనం**

**వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రజలంతా అమ్మవారికి బోనాన్ని సమర్పించారు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్ ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాసులు గ్రామ ప్రజలు చల్మెడ లక్ష్మీనరసింహారావుకి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. వారి వెంట సీనియర్ నాయకులు చిలుక పెంటయ్య రమేష్ రావు ఈర్లపల్లి రాజు ఏనుగుల శ్రీనివాస్ బత్తుల కమలాకర్ నగేష్ తిరుపతి జలంధర్ మల్లయ్య మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు మాజీ కౌన్సిలర్ విజయ్ తదితరులు ఉన్నారు.







# రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

**బతుకమ్మ కుంట పునరుద్దరణ శభాష్ అంటూ సురేఖ కితాబు.**

**ఎండోమెంటు భూముల పరిరక్షణకు హైడ్రా సాయం కావాలన్న మంత్రి.**

**సీఎం అనుమతితో చర్యలు తీసుకునేందుకు యత్నిస్తామన్న రంగనాథ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖఅభినందించారు బతుకమ్మ కుంట పునరుద్దరణకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్, మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందుకోసం ప్రభుత్వ పరంగా శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని కానీ, సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడుకలకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.



# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**విధ్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణ రావు**

**ఆర్ఎస్ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో స్థానిక త్రినేత్ర ఫంక్షన్ లో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని విధ్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణ రావు పేర్కొన్నారు ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో స్థానిక త్రినేత్ర ఫంక్షన్ హాల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఆయాచితుల లక్ష్మణ రావు విధ్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి పాల్గొని ఆయన ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పని చేస్తుందని చెప్పారు హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు హిందుత్వం జీవన విధానం విశ్వశాంతికి ఆధారం ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయ పరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు సామాజిక సమరసత కుటుంబ జీవన విలువలు స్వఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించ బడాలని అన్నారు ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబో తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్ పాల్గొనగా వేములవాడ పట్టణ మరియు పరిసర గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు

# స్వస్థనారి సశక్తి పరివార్ మహిళలకు మరింత ఆరోగ్యం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో గ్రామం లో గురువారం స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ హారిక ఆధ్వర్యంలో జరిగింది, వేగేశ్వరపురం గ్రామ ప్రజలు పలువురు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మహిళలు పిల్లలు ఈ కార్యక్రమం ద్వారా మరింత ఆరోగ్యాన్ని కలుగుతుందని మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు కైకాల శ్రీనివాస్ సర్పంచ్ కొమిరెడ్డి పరశ రామారావు తాళ్లపూడి మండలం ఇంచార్జ్ బూసి సురేంద్రనాథ్ బెనర్జీ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ గోకవరపు జితేందర్ రవి ఎలుగుబంటి బాలక్రిష్ణ రాయపాటి లక్ష్మణరావు నక్క వెంకటేశ్వర ఏఐఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జనగామ జిల్లా కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్ దంపతులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం వరంగల్ నగరంలోని ప్రసిద్ధ దేవాలయం శ్రీ భద్రకాళి అమ్మవారిని జనగామ జిల్లా కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. కలెక్టర్ దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వాదాలు తీర్థప్రసాదాలు అందజేశారు.



# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన

**డాక్టర్ పైడి ఎల్లారెడ్డివనీలగిరి వార్త ఎల్లారెడ్డి:ది**

పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి ఆయన కు బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి .. ఘన నివాళులు అర్పించారు.. అనంతరం పండిత్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా మొక్కలు నాటారు వారితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు విట్టల్ జిల్లా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు నవీన్ నాయక్ మరియు బిజెపి కార్య కర్తలు నాయకులు పాల్గొన్నారు...



# వరల్డ్ బ్యాంక్ నుండి 100 కోట్ల విపత్తు సహాయ నిధులు కోరిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:ది**

గత 100 సంవత్సరాలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలు మరియు వరదలు ప్రజల జీవనాన్ని పూర్తిగా దెబ్బతీశాయి. అనేక గ్రామాలు ముంపుకు గురై పంటలు నాశనం కాగా, వందలాది ఇళ్లు కూలిపోయాయి. రహదారులు ధ్వంసమై గ్రామాల మధ్య రవాణా సౌకర్యం దెబ్బతింది. తాగునీటి వనరులు చెడిపోయి, విద్యాసంస్థలు కూడా నష్టపోయాయి.

ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు వరల్డ్ బ్యాంక్ గ్లోబల్ ఫెసిలిటీ ఫర్ డిజాస్టర్ రిడక్షన్ అండ్ రికవరీ (జి ఎఫ్ ఆర్ డి ఆర్ ఆర్) కు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పునరావాసం, పునర్నిర్మాణం, మరియు భవిష్యత్ విపత్తులకు సన్నద్ధత కోసం కనీసం ?100 కోట్ల విపత్తు సహాయ నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.ఈ నిధులను కింది రంగాల పునరుద్ధరణకు వినియోగించాలనే ప్రతిపాదనను ఎమ్మెల్యే సమర్పించారు:రైతులు:వరదల కారణంగా నష్టపోయిన పంటలకు తక్షణ సహాయం అందించడం.గృహాలు: కూలిపోయిన, ధ్వంసమైన ఇళ్ల పునర్నిర్మాణం, ముఖ్యంగా పేద మరియు బలహీన వర్గాలకు సహాయం.తాగునీటి వనరులు: పబ్లిక్ వాటర్ ట్యాంకులు, పైపులైన్ వ్యవస్థ పునరుద్ధరణ, శుద్ధి చేసిన నీటి అందుబాటు. విద్యా రంగం: వరదలతో దెబ్బతిన్న పాఠశాలలు మరమ్మత్తు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పన. రోడ్లు మరియు మౌలిక వసతులు: దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణం, గ్రామాల మధ్య రవాణా సౌకర్యం పునరుద్ధరణ.ప్రజల జీవితాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకువచ్చే క్రమంలో, అలాగే దీర్ఘకాలిక రక్షణ చర్యల కోసం ఈ సహాయం అత్యవసరమని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టం చేశారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ వరల్డ్ బ్యాంక్‌ను కోరుతూ %-% "ఎల్లారెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న ఈ తీవ్రమైన విపత్తు పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తక్షణ సహాయం అందించాలి. ఈ నిధుల ద్వారా పునరావాసం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను ఎదుర్కొనే స్థిరమైన వసతులను నిర్మించే అవకాశం కలుగుతుంది" అని అన్నారు.



# సబ్ కోర్ట్ ఏపీపీని సన్మానించిన మాజీ ఏజీపీ గుడిసె సదానందం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ కోర్ట్ ఏపీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన న్యాయవాది అవధూత రజనీకాంత్ ను గురువారం జూనియర్ సివిల్ కోర్టు మాజీ ఏజీపీ గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సబ్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ తదితరులు ఉన్నారు



## దసరా సందర్భంగా కొండెక్కిన కోడి ధర

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

దసరా సమీపిస్తుండడంతో నాటు కోళ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం లో జరుగు గురువారపు సంతలో కేజీ కోడి 1000 నుండి 1200 పలికింది. ఇప్పటివరకు కేజీ కోడి 500, 600 పలికేది. ఏజెన్సీకి ఆనుకొని ఉన్న ఈ వారపు సంతకు గిరిజన గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో నాటు కోళ్లు తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. దీంతో నాటు కోళ్లు కావలసిన ప్రజలు దళారులు సంతలో కొనుగోలు చేస్తారు. దళారులు ఇక్కడ కొనుగోలు చేసి చోడవరం అనకాపల్లి సబ్బవరం పెందుర్తి విశాఖ ప్రాంతాలకు తరలించి విక్రయిస్తుంటారు. దసరా సమీపిస్తుండడంతో సంతలో నాటు కోళ్లకు డిమాండ్ ఏర్పడింది. వినియోగదారులు కొనుగోలుదారులు అధిక సంఖ్యలో సంఖ్యలో తరలి రావడంతో కోళ్ల ధరలకు ఒక్కసారి రెక్కలు వచ్చాయి. పోటా పోటీగా కొనుగోలు చేయడంతో వినియోగదారులు సైతం తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేశారు.



## నేడు 11 గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చీడికాడ మండలంలో శుక్రవారం 11 గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని చీడికాడ విద్యుత్ ఉపకేంద్ర ఏఈ ఎన్ వెంకట్రావు తెలిపారు. తురువోలు, కోనాం 11 కె.వి పీడర్ల పరిధిలో ఆర్ డి ఎస్ ఎస్ పనుల నిమిత్తం ఉదయం 9 నుండి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీంతో తురువోలు, అర్జునగిరి, వరాహపురం, వింటి పాలెం ,చుక్కపల్లి, చెట్టుపల్లి, కోనాం, సిరిజాం ,మంచాల గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ అసౌకర్యానికి ప్రజల సహకరించాల్సిందిగా ఆయన కోరారు.



## గ్రామపంచాయతీల్లో స్వచ్ఛతే హే సేవ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని ప్రభుత్వ ఆదేశాలుతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గురువారం స్వచ్ఛత హే సేవ నందు భాగముగా..ఏక్ దిన్ – ఏక్ ఘంటా – ఏక్ సాథ్ కార్యక్రమం లో శ్రమదానం చేయబడిందని ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. ప్రధానంగా పారిశుధ్య పనులు, డ్రైన్ క్లీనింగ్, పరిసరముల పరిశుభ్రత, కార్యాలయములు పరిశుభ్రత చేయడం వంటి పనులు చేపట్టామన్నారు. చోడవరం మెయిన్ రోడ్, ఆర్ టి సి కాంప్లెక్స్, కోట వీధి రోడ్డు నందు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, శ్రమదానం పనులు జరిపామన్నారు. శానిటేషన్ వర్కర్ లకు సన్మానం చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాశమ్మ, సర్పంచ్ బి నూకాలమ్మ, కోట వీధి ఎం.పి.టి.సి, డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి మంజులావాణి, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ ఈ.వో, సచివాలయం సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాలు తీస్తున్న కాజ్వే ఉధృతంగా ప్రవహిస్తున్న కాజ్వే - రాకపోకలను నిలిపివేసిన ఎస్సై

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఇటీవల కురుస్తున్న వర్షాలకు కాలువలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో శిథిలమైన కాజ్వే వద్ద ప్రవాహం పెరిగి రెండు రోజుల వ్యవధిలో ఇరువురు మృతి చెందారు. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం లోని. విజయరామరాజుపేట సమీపానగల తాచేరు కాజ్వేలో పడి వ్యక్తి మృతి చెందాడు.వడ్డాదికి చెందిన కాళ్ల సుబ్బారావు అనే రైతు తాచేరు నది అవతల ఉన్న తన పొలంలోకి బుధవారం మధ్యాహ్నం బయలుదేరి వెళ్ళాడు అప్పటినుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు సుబ్బారావు ఆచూకీ కోసం ఆరా తీశారు.గురువారం తాచేరు కాలువ వద్ద గొట్టాల మధ్య ఇరుక్కుని సుబ్బారావు మృతదేహం లభ్యం అయింది. అయితే మంగళవారం విజయరామరాజుపేటకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కాళీ చెప్పు బురద కడిగేందుకు హాజరై వద్దకు వెళ్లి జారిపడి మృతి చెందడం మృతదేహం గల్లంతవ్వడం బుధవారం సాయంత్రానికి పోలీసులు ఎన్టీఆర్ ఎఫ్, రెవెన్యూ అధికారుల స్పందించి మృతదేహాన్ని వెలికి తీశారు. మంగళవారం ఒకరు గురువారం ఒకరు మృతి చెందడంతో అప్రమత్తమైన పోలీసులు ఈ కాజిపేట్ నుండి రాకపోకలను నిలిపివేశారు. బుచ్చయ్యపేట ఎస్సై శిథిలమైన విజయరామరాజు పేట బ్రిడ్జి వద్ద ఇరువైపుల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. అనంతరం ఆ బ్రిడ్జ్ కి అవతల వైపు ఉన్న సుమారు 12 కుటుంబాలు విజయరామరాజు పేట, వడ్డాది రైతులతో మాట్లాడి వారికి పొంగుతున్న తాచేరు నది దాటి వెళ్లకూడదని, దూరం అయినా తప్పనిసరిగా ఆ పాకలు వద్దకు చుట్టూ తిరిగి రావాలని, లేకపోతే ప్రాణాపాయం ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు.



## కాత్యాయి ని శ్రీ కనకదుర్గ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పాత బస్టాండ్ లో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేంచేసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మూడవ రోజైనా బుధవారం అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. వివిధ రకాల పండ్లతో అలంకరణ చేసి, వేకువజాము నుండి శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, అన్నపూర్ణాదేవి హోమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ ఉత్సవ కమిటీ తెలిపారు. మండలంలో దామునాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం . వెంకన్నపాలెం సాయిబాబా గుడి పక్కన దుర్గమ్మ నవరాత్రులుతదితర గ్రామాల్లో దుర్గా శరన్నవరాత్రుల్లో నిత్యం శ్రీ సూక్త విధానంలో భవాని భక్తులచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.



## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి యుటిఎఫ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు బోధనేతర కార్యక్రమాలనుంచి ఉపాధ్యాయులను తప్పించాలని యాప్ ల భారం తొలగించాలని మరియు పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని పెండింగ్ బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ ఇచ్చిన రణభేరి పిలుపుమేరకు గురువారం గుంటూరులో జరిగే రణభేరి కార్యక్రమానికి కొవ్వూరు డివిజన్ నుంచి 50 మంది ఉపాధ్యాయులు కొవ్వూరు పట్టణం నుండి బయలుదేరి వెళ్లారు .గుంటూరులో జరిగిన ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి మనోజ్ ప్రాతినిధ్య వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు నియోజకవర్గం లో కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. కొవ్వూరు యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల అధ్యక్షులు ఆర్ సురేష్,ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ భాష, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి రవికుమార్, పి రమేష్ , కె ఏడుకొండలు, శ్రీనివాస్, మదన్ పాల్గొన్నారు



## చినగోగాడ లో వేపాకుల దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి పంచాయతీ శివారు చిన గోగాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ వేపకుల దుర్గమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 26 నుండి ప్రారంభం అవుతున్నట్లు ఆలయ ధర్మకర్త అద్దిపల్లి చిన్న అప్పారావు తెలిపారు. తమ గ్రామంలో 2023 అక్టోబర్ 13న రోడ్డు పక్కన గల వేప చెట్టుకు పాలు కారాయి అన్నారు. దీంతో చెట్టుకు పూజలు చేయడం ప్రారంభించామని, అనంతరం అమ్మవారు కలలోకి వచ్చి ఆలయాన్ని నిర్మించాలని సూచించగా నూతనంగా ఆలయం నిర్మించడం జరిగిందన్నారు. నాటినుండి వేపచెట్టు వద్ద పూజలు చేసేవారిని అయితే అమ్మవారి ఆదేశానుసారం ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అయితే ఆలయ నిర్మాణం నేటికీ పూర్తి కావడంతో 26న ఉదయం 8 గంటల నుండి వేద పండితులచే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, రక్షాబంధనం, అంకురార్పణం, యాగశాల ప్రవేశం, మండపారాధన, అగ్ని ప్రతిష్ట, ఇతర హోమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం పున: పూజలు, దేవత ఊరేగింపు, నీరాజన మంత్ర పుష్పాలతో ముగింపు జరుగుతుందన్నారు. 27న అమ్మవారికి అత్యంత వేడుకగా మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టా కార్యక్రమం జరుగుతుందని, అనంతరం కుంకుమార్చన నిర్వహించి పూజలు, అభిషేకాలు చేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదే రోజు రాత్రి 7 గంటలకు భవాని భక్తుల భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని భక్తులందరూ హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.






## రోడ్లు బాగు చేయండి మహా ప్రభో కొత్తూరు జంక్షన్ లో సిపిఎం ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చోడవరం నుండి అనకాపల్లి వెళ్లే రోడ్డుతో పాటు బిఎన్ రోడ్డు గోతులు పూడ్చాలని, కూలిపోయిన బ్రిడ్జిలు వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ చోడవరం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తూరు జంక్షన్ లో భారీ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. రాస్తారోకోను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ చోడవరం అనకాపల్లి, బియన్ రోడ్డు అత్యంత అద్వానంగా ఉన్నాయని ప్రయాణికులకు నరకయాతన చూడాల్సి వస్తుందని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ రోడ్లన్నీ గుంతల మయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయినా ప్రభుత్వంలో చలనం లేదని దుయ్యబట్టారు. మూడు జిల్లాలకు ప్రధాన రహదారిగా ఉన్న రోడ్లో విజయరామరాజుపేట వద్ద వడ్డాది వద్ద బ్రిడ్జిలు కూలిపోయి దారి మళ్లించి బస్సులు, వాహందారులు వెళ్లాల్సి వస్తుందని నెలలు గడుస్తున్న ప్రజాప్రతినిధుల్లో, అధికారుల్లో చలనం లేకపోవడం అన్యాయం అని అన్నారు. పెద్దపెద్ద గోతులు మయంగా మారిన రోడ్లో గోతులు పూడ్చాలని కనీస ధర్మాన్ని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు మరిచారని అన్నారు. పూర్తిగా పాడైన రోడ్లో ప్రయాణాలు చేస్తున్న వాహందారులు తరచూ ప్రమాదాలు గురై గాయాలు పాలవుతున్నారని అన్నారు. సంక్రాంతి నాటికి రోడ్లన్నిటిని గుంతల పూడుస్తామని చెప్పిన పవన్ కళ్యాణ్ గారి మాటలు నీటి మూటలుగానే మిగిలాయని మళ్లీ సంక్రాంతి వస్తుందని అయినా చోడవరం నుంచి అనకాపల్లి వెళ్లే రోడ్డు గాని బియన్ రోడ్డు గాని బాగుపడలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్లు పునర్నిర్మాణం చేయాలని, కూలిన బ్రిడ్జిలు వెంటనే నిర్మించాలని, కల్వర్టుల వద్ద రక్షణ గోడలు కట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వి నాయుడు గూడూరు వరలక్ష్మి నాగిరెడ్డి సత్యనారాయణ వెంకటలక్ష్మి కృష్ణవేణి దేవుడమ్మ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు



## పవన్ ఫ్యాన్స్ సెలబ్రేషన్స్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పవన్ కళ్యాణ్ నటించిన ఓజి సినిమా గురువారం విడుదల అయింది. ఓజి మూవీ సూపర్ హిట్ సందర్భంగా కొవ్వూరు యువరాజ్ మాల్ లో కొవ్వూరు చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఓజి కేక్ కట్ చేయడం జరిగింది చిరంజీవి యువత. గంటా. చిరంజీవి కొత్తపేట రాజా. కళ్ళపలే మూర్తి. కళ్లపలే శ్రీను. యువరాజ్ మాల్ అదేనేత దూదిపూడి రామచంద్ర రావు కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓజి సినిమా చాలా బాగుందని పవన్ కళ్యాణ్ మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మెగా అభిమానులు పాల్గొన్నారు.



## గోష్పాద క్షేత్రంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మన ఆరోగ్యం మన బాధ్యతగా తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని గోదావరి నది తీరం గోష్పాద క్షేత్రం నందు స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు గోష్పాద క్షేత్రలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి గ్రామం ప్రతి పట్టణం వాడవాడలా స్వచ్ఛతగా ఉండాలనే సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాల్ని నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు . మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గ్రంథి సందీప్ కుమార్, సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ మేస్త్రీలు పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు

